క్లుప్తంగా

మెరుగైన వైద్య సేవలు అందించాలి



పాన్‌గల్: మండలంలోని అన్నారంతండా సబ్ సెంటర్‌ను మంగళవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మిషన్ ఇంద్ర ధనస్సులో చిన్నారులకు, గర్భిణులకు అందించే వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. వ్యాక్సిన్ క్రమం తప్పకుండా తీసుకునేలా సిబ్బంది ప్రజలను చైతన్యం చేయాలన్నారు. దీంతో పాటు వడ దెబ్బ నివారణపై అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవగాహన పెంచాలని సూచించారు.

గ్రామసభలో 'ఇందిరమ్మ' లబ్ధిదారులను గుర్తించాలి



వనపర్తి రూరల్: గ్రామసభలు పెట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోవిందు, రైతు కమిటీ అధ్యక్షుడు రాముడు మంగళవారం శ్రీరంగాపురం తహసీల్దార్ మురళీగౌడ్, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తే అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామరాజు, మదిలేటి, తిరుపతయ్య, శ్రీనివాసులు, రమేష్, అంజి, శ్రీరామ్, రాములు, కృష్ణయ్య, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో నీటి వసతి పునరుద్ధరణ

వీపనగండ్ల: మండలంలోని కొర్లకుంటలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామంలోని యువకులు శ్రమదానం చేసి నీటి వసతిని మెరుగుపర్చారు. గ్రామానికి సమీపంలో ఉన్న చింతల్ చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి గ్రామంలోని నీటి ట్యాంకర్‌కు బావి నుంచి అవసరమైన పైపులైన్‌ను పునరుద్ధరించారు. అలాగే గ్రామంలోని పాఠశాల, ప్రధాన వీధుల్లో విద్యుత్ స్తంభాలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. వీరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నర్సింహనాయక్, గోపాల్‌నాయక్, రవి, రాందాస్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త



అమరచింత: ప్రజలు సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ సురేష్ సూచించారు. పట్టణంలోని మహాత్మాగాంధీ చౌరస్తాలో మంగళవారం ప్రజలకు సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఆవశ్యకత, బెట్టింగ్‌ల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించి వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. కష్ట పడకుండా డబ్బు సంపాదించాలనే యావలో కొందరు బెట్టింగ్‌లకు బానిసై రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.


సంజన బైపీసీ (906)


వినయ్‌కుమార్ ఎంపీసీ, (460)


మౌనిక, ఎంపీసీ (987)


జి. జగదీశ్వరి, బైపీసీ (972)


యామిని, ఎంపీసీ (449)


అభినవ్ శ్రీనివాస్, ఎంపీసీ (445)


పల్లవి ఎంపీసీ (467)


నందిని ఎంపీసీ (467)

వికసించిన పల్లె కుసుమాలు

- ప్రతిభ చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు


కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీలు, మోడల్ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిన గ్రామీణ విద్యార్థులు సత్తా చాటారు.

❑ కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో రుక్మిణి బైపీసీలో 931, హసీనా బేగం బైపీసీ 871 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో శ్రీకాంత్ 452, అక్షయ 423 మార్కులు సాధించి సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ తెలిపారు.

❑ వీపనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరంలో 85.71 శాతం, మొదటి సంవత్సరంలో 86.56 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో ఎంపీసీలో భానుప్రియ 838 మార్కులు, బైపీసీలో బత్తుల హారిక 793 మార్కులు, సీఈసీలో లోకేచంద్ 659 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ప్రహసిని 463 మార్కులు, బైపీసీలో మహేశ్వరి 389 మార్కులు, సీఈసీలో చంద్రకళ 374 మార్కులు సాధించారు.

❑ ఖిల్లాఘనపురం తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో చదువుతున్న వి. మౌనిక ఎంపీసీలో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి ఉమ్మడి జిల్లా మోడల్ కళాశాలల టాపర్‌గా నిలిచింది. అదే కళాశాలకు చెందిన జగదీశ్వరి బైపీసీలో 972 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో యామిని 449 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అనంత అభినవ్ శ్రీనివాస్ ఎంపీసీలో 445 మార్కులు సాధించారనిచి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ వెల్లడించారు.

❑ పాన్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 89 మంది పరీక్షలకు హాజరుకాగా 74 మంది ఉత్తీర్ణతతో 83.14 శాతం, ద్వితీయ సంవత్సరంలో 107 మంది పరీక్షలకు హాజరుకాగా 102 మంది ఉత్తీర్ణతతో 95.32 శాతం సాధించారని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో సంజన 906 (బైపీసీ), జ్యోతి 892 (బైపీసీ), సాయిబాబ 872(ఎంపీసీ), ఎస్‌కే సానియా 825 (ఎంపీసీ), ప్రథమ సంవత్సరంలో వినయ్‌కుమార్ 460 (ఎంపీసీ), చందన 432(బైపీసీ) టాపర్లుగా నిలిచారు.

❑ శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 88.5 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో ఎం శ్రీవిద్య 946 మార్కులు, ప్రథమ సంవత్సరం హెచ్‌ఈసీలో మహమూద్‌నిసా 432 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

❑ గోపాల్‌పేట మండలంలోని బుద్దారం గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపీసీ మొదటి సంవత్సరంలో 86.49, బైపీసీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 94.59, బైపీసీలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో పల్లవి 467 మార్కులు, నందిని 467 మార్కులు సాధించారు. గోపాల్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.


పూజిత, కేజీబీవీ, సీఈసీ (941)


ఉషారాణి, ఒకేషనల్ (493)


సంగీత, కేజీబీవీ (487)

❑ ఆత్మకూర్ మండలంలోని బాలకిష్టాపూర్ కేజీబీవీలో సీఈసీ మొదటి సంవత్సరంలో భారతి 483, భార్గవి 476 మార్కులు సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో సంగీత 487, దివ్యశ్రీ 485 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో పూజిత 941, మాధవి 930, ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో కీర్తన 933, సువర్ణ 918 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో జగదీష్ 406, సీఈసీ పల్లవి 471, ద్వితీయ సంవత్సరం బైపీసీలో అనూష 917, సీఈసీలో అశ్విని 878 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ ఓఏ గ్రూపులో ఉషారాణి 493 మార్కులు సాధించి వనపర్తి జిల్లా టాపర్‌గా నిలిచింది. విద్యార్థులను డీఐఈఓ అంజయ్య, ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్‌రెడ్డి, ఎస్‌ఓ సునీత, అధ్యాపకులు అభినందించారు.

రైతులకు అండగా భూ భారతి చట్టం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

గోపాల్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరగనుందని కలెక్టర్ ఆదర్శ్‌సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు ఏదుల, రేవల్లిలో ఆయన పర్యటించి భూ భారతి చట్టం అమలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణిలో ఉన్న లోపాలు సవరించి భూ భారతి చట్టం తీసుకొచ్చామని తెలిపారు. ధరణి సైట్ రాత్రి సమయంలో వినియోగంలోకి వచ్చి బడా నాయకులు అక్రమంగా భూమి పట్టాలు చేసుకున్న తర్వాత ఉదయం సర్వర్ డౌన్ అని వచ్చేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి సహకరించనందుకు గతంలో వీఆర్‌ఓలు లేకుండా చేశారన్నారు. మళ్లీ వీఆర్‌ఓ వ్యవస్థను తీసుకొచ్చి, గ్రామాల్లో రెవెన్యూ ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. తొందర్లోనే ప్రతి పాస్‌బుక్‌కు భూదార్ కార్డు ఏర్పాటు చేయిస్తామన్నారు. చట్టం అమలు కోసం తొందరలోనే గోపాల్‌పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సత్యశీలారెడ్డి, శివన్న, అచ్యుతరామారావు తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

పాన్‌గల్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశాల్లో సాధించిన ఫలితాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈఓ శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని రేమద్దుల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థులు ఉపాధ్యాయులకు సహకరించి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య, సాధించిన ప్రగతి, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదివించే విధంగా తోడ్పాటునందించాలని కోరారు. సమావేశంలో హెచ్‌ఎం లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు తూములు మూసివేత


ఆరేపల్లి చెరువు తూములు మూసివేస్తున్న పీజేపీ అధికారులు

ఆత్మకూర్: మండలంలోని ఆరేపల్లిలో చెరువు నీటిని అక్రమంగా వదులుతున్నారని 'సాక్షి' దినపత్రికలో సోమవారం ప్రచురితం అయిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. మంగళవారం పీజేపీ ఏఈ కిషోర్‌కుమార్ బృందం ఆరేపల్లి చెరువును సందర్శించి నీటి తరలింపును పరిశీలించారు. రెండు తూముల నుంచి అక్రమంగా నీటిని వదులుతున్న విషయాన్ని నిర్ధారించి సిబ్బందితో కలిసి తూములను మూసివేయించారు. ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని నీటిని తరలిస్తే పోలీసు కేసులు నమోదు చేయించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసలే భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, చెరువులో నీటిని తరలించడం సరికాదని, ఎంతటి వారైన వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ దామోదర్, లష్కర్లు రాములు, గోవిందు, మోసీన్ తదితరులు ఉన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

వనపర్తి రూరల్: హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ రాఘవ అన్నారు. మంగళవారం మండలంలోని మెంటపల్లిలో నర్సరీని పరిశీలించారు. ఎండలు తీవ్రం కావడంతో రోజుకు రెండు పూటల మొక్కలకు నీరందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


సంగినేనిపల్లిలో ప్రాథమిక విద్యపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు

మదనాపురం: గర్భిణులు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని కేవీకే శాస్త్రవేత్త అనిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి సూచించారు. మండలంలోని తిర్మాలయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రాధ, ఏఎన్‌ఎం నర్మద, భారతి, సుభాషిని చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: ప్రాథమిక స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై మండల వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కల్పించారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ.. ఆట పాటలతో చదువు చెప్పాలని సూచించారు.

చిన్నంబావి: మండలంలోని వెల్టూరు, అయ్యవారిపల్లి అంగన్‌వాడీ సెంటర్లలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో ఏపీఓ రామస్వామి, ఎంఈఓ, ఐసీడీఎస్ అధికారులు, ఏసీడీఓ ఝాన్సీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సెలవులు ప్రకటించాలి

వనపర్తి రూరల్: వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండడంతో పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లోని డీడబ్ల్యూఓ, సీడీపీఓ కార్యాయాల్లో సూపరింటెండెంట్ అరుంధతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, నారాయణమ్మ, కవిత, జ్యోతి, సుమతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొలెరో వాహనం దగ్ధం



ఖిల్లాఘనపురం: వరిగడ్డిని తరలిస్తున్న బొలెరో వాహనానికి విద్యుత్ వైర్లు తగిలి దగ్ధమైన ఘటన ఖిల్లాఘనపురం మండలం మల్కిమియాన్‌పల్లి శివారులో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మల్కిమియాన్‌పల్లి శివారులోని ఓ రైతు పొలం నుంచి మూసాపేట మండలం మహ్మదుస్సేన్‌పల్లికి బొలెరో వాహనంలో వరిగడ్డిని తరలిస్తుండగా.. విద్యుత్ వైర్లు తగలడంతో నిప్పురవ్వలు పడి మంటలు చెలరేగాయి. వాహన యజమాని శంకర్ వరిగడ్డిని తొలగించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. గ్రామస్తుల సహకారంతో మంటలను ఆర్పివేశారు. అప్పటికే గడ్డితో పాటు వాహనం పూర్తిగా కాలిపోయిందని తెలిపారు.

జిల్లా స్థాయి మార్కులతో జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న స్కాలర్స్ కళాశాల యాజమాన్యం


విద్యార్థులను అభినందిస్తున్న రావూస్ కళాశాల యాజమాన్యం

వనపర్తి: ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి స్కాలర్స్ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయానికి కేరాఫ్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో సుస్మిత 436 మార్కులు, అలీషా షాజీ 435 మార్కులు, సంధ్యారాణి 434 మార్కులు, మహాలక్ష్మి 433 మార్కులు, శ్రావణి, ఆస్మా 432 మార్కులు, బాంధవి, బిందు 430 మార్కులు, ఎంపీసీ విభాగంలో నర్మద 465 మార్కులు, శిరీష, గీత, ప్రణవి, విజయ్‌కుమార్ 463 మార్కులు, సీఈసీ విభాగంలో శ్రావణి 341 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో శిరీష 992 మార్కులు, ప్రవంతి 991 మార్కులు, షాహిస్త తహనియా 990 మార్కులు, ఎంపీసీ విభాగంలో సోని 992, రాజు 989, సీఈసీ విభాగంలో శృతి 917, చందు 916, హర్షిత 913 మార్కులు హర్షితలు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, మధుసూదన్ గుప్తా, డైరెక్టర్లు జగదీశ్వర్, వరప్రసాదరావు, నాగేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు

జాగృతి విజయకేతనం

ఇంటర్ ఫలితాల్లో జాగృతి జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.లావణ్య 468 మార్కులు, అపూర్వ 467, ఎస్.వేణుప్రసాద్ 467, సీహెచ్ అర్జున్ 466, పరశురాముడు 464, బాలసిద్ధార్థ 464, లాల్‌సింఘ్ 464, త్యాగరాజు 463, నాగచైతన్య 463, వెంకట్రాముడు 462, ఇంద్ర 462, శ్రీజ 462, నారీస్ సాహితీ 461, రాంతేజ 461 మార్కులు సాధించారు. బైపీసీ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను ఎస్.అర్చన 433, నస్రీన్‌భాను 432, అనూష 432, వైష్ణవి 432 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో భవ్య 995, శ్వేత 992, భవ్యశ్రీ 989 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎ. జ్ఞానేశ్వరి 988, నిఖితాంజలి, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో బి.సురేష్ 957, సుమంత్ 951మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించారని కళాశాల యాజమాన్య సభ్యులు వినోద్‌కుమార్, భాస్కర్, శ్యామ్ కుమార్, సత్యనారాయణలు వెల్లడించారు.

రావూస్ ప్రభంజనం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రావూస్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ చెందిన విద్యార్థులు సంతోష్ నాయుడు మార్కులు 468, అక్షయ్, రయిన్నా బేగం 467 మార్కులు, హర్షితశ్రీ, రాకేష్ 466, బైపీసీ విభాగంలో టి.రాధ, దేవిక 435 మార్కులు, గోవిందం 434 మార్కులు, గీతాంజలి 433 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో ఎండీ ఫరూక్‌ఖాన్ 483 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో మనీష 990 మార్కులు, సీఈసీ విభాగంలో మూలరాళ్ల రవి 929 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం కమిటీ సభ్యులు రామ్‌కుమార్, శ్రీనివాసులు, అమరేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి అధ్యాపకులు అభినందించారు.